## అధికారుల నిర్లక్ష్యంపై
# ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆగ్రహం



పటాన్‌చెరు , (మే 2 ప్రజాజ్యోతి):
పటాన్‌చెరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారుల తీరుపై ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. స్థానికంగా జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని, అధికారుల పనితీరును నిలదీశారు. శాసన మండలి సభ్యుడిగా ఆయన ఈ ప్రాంత సమస్యలపై అధికారులను హెచ్చ రించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన 90 రోజుల ప్రగతి ప్రణాళిక కేవలం కాగితాల మీద, ప్రచారానికే పరిమితం కాకూడదని ఆయన స్పష్టం చేశారు. పథకాల అమలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.

మిగతా 2లో...




ఆదివారం 3-5-2026 పేజీలు : 10

# ఇక పారదర్శకంగా పౌరసేవలు




మెదక్, మే 2 : తెలంగాణ రెవెన్యూ సేవల విధానంలో రాష్ట్ర ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకున్నది. వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండేందుకు మార్పునకు శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు కొనసాగుతున్న ఆన్‌లైన్ దరఖాస్తు, ఆఫీసులో పత్రాల సమర్పణ అనే ద్వంద్వ విధానానికి స్వస్తి పలికింది. ఈ సర్వీసుల విభాగం (మీసేవ) జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం ఇకపై ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ పూర్తిగా డిజిటల్ రూపంలోనే కొనసాగనున్నది. దరఖాస్తుదారులు మీసేవలో ఆయా ధ్రువీకరణ పత్రాల కోసం నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకుని అందుకు కావలసిన పత్రాలను అప్‌లోడ్ చేసిన డేటా నేరుగా అధికారుల మొబైల్ యాప్‌లోకి చేరుతుంది. దానిని సంబంధిత అధికారులు పరిశీలించనున్నారు. కులం, ఆదాయం, నివాసం, కుటుంబ సభ్యుల ధ్రువీ కరణతోపాటు ఈబీసీ, ఓబీసీ వంటి పత్రాల కోసం ప్రజలు ఇకపై పడరాని పాట్లు పడాల్సిన అవసరం లేదు. దరఖాస్తుదారులు మీ సేవ కేంద్రాల్లో అప్‌లోడ్ చేసే పత్రాలనే ప్రామాణికంగా తీసుకొని అధికారులు పరిశీలన పూర్తి చేస్తారు.

## సిబ్బంది అంకితభావంతో
# విధులు నిర్వహించాలి

–పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ఆదేశాలు

- నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు




మెదక్ (ప్రజాజ్యోతి) :
నార్సింగి పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మిగతా 2లో...

## నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం
# మా ప్రభుత్వ బాధ్యత



- ప్రైవేటు ఆసుపత్రిలో లక్షల్లో దొరికే వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్నాం
- 90 శాతం వైద్య సేవలు జిల్లా స్థాయిలోనే అందించేందుకు కృషి
- అత్యవసర పరిస్థితుల్లో సేవలందించేందుకు ట్రామా కేర్ సెంటర్ల బలోపేతం
- మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- అందోలు ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా మారాలి
- త్వరలో 'లా', ఫార్మసీ కళాశాలల ఏర్పాటు
- రూ.200 కోట్లతో సింగూర్ కెనాల్ సిసి లైనింగ్ పనులు
- త్వరలో పెద్దారెడ్డిపేటలో ఎత్తిపోతల పథకం ఏర్పాటు
- నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సమావేశంలో మంత్రి దామోదర

మిగతా 7లో...

# సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలి

**-పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ఆదేశాలు**

**-నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**మెదక్ (ప్రజాజ్యోతి) :** నార్సింగి పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేసి, నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా నాణ్యమైనదర్యాప్తుచేపట్టాలనిఅధికారులనుఆదేశించారు.రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా సమగ్ర భద్రత కల్పించాలని పేర్కొన్నారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకం కావాలని ఎస్పీ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని, తెలియని కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని,




మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, స్థానికుల సహకారంతో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు.అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ సృజన, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప బోనాలు - కుర్మా సంఘం ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు



**రాయికోడ్ మే 2 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి బోనాల పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కుర్మా సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఐక్యంగా,భక్తి శ్రద్ధలతో నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా గ్రామంపండుగ వాతావరణంతో కళకళలాడింది.తెల్లవారుజాము నుంచే మహిళలు సంప్రదాయ బట్టలు ధరించి,తలపై బోనాలు ఎత్తుకొని స్వామివారికి సమర్పించారు. డప్పుల మోత, భజనలు, కోలాటాలతో గ్రామం మారుమోగింది.యువకులు పలు సాంప్రదాయ కళారూపాలను ప్రదర్శిస్తూ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.ఈ బోనాల వేడుకలకు సమీప గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ శాంతి, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.కుర్మా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ బోనాల పండుగను ప్రతి ఏడాది ఇలానేఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు.గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.మొత్తంగా ధర్మాపూర్ గ్రామంలో నిర్వహించిన బీరప్ప బోనాల పండుగ భక్తి, ఐక్యత, సంప్రదాయాల ప్రతీకగా నిలిచింది.



## హజ్ యాత్రకు వెళ్తున్న సీనియర్ జర్నలిస్ట్‌కు సన్మానం





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 2:** నారాయణఖేడ్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ సత్తార్ ఈ నెల 5వ తేదీన హజ్ యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా, ఆయనకు తోటి జర్నలిస్ట్ మిత్రులు శనివారం పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ సత్తార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన యాత్ర విజయవంతంగా పూర్తవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మానిక్ ప్రభు, జీవన్ పటేల్, అమృత్, కౌసర్, వెంకటేశం, హసీబ్ పటేల్, విఠల్, మధుసూదన్, గోవర్ధన్, ఆసీఫ్, మజర్, వాజీద్, సయీద్, ప్రతాప్, చోటు, రాములు, ఇబ్రహీం, రషీద్, లతీఫ్, ఖైసర్, స్థానికులు బాబు ఖాన్, రజాక్, రషీద్, బాబా, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐతో కొత్త ఉద్యోగ అవకాశాలు రాజన్న

**(బివిఆర్ఐటిలో 'రతన్ టాటా' బ్లాక్ ప్రారంభం):**



**నర్సాపూర్, మే 02 (ప్రజాజ్యోతి):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగ నష్టాలు ఉండవని, ఇది సరికొత్త అవకాశాలకు అభ్యాసాలకు వేదికని టీసీఎస్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ విభాగ అధ్యక్షులు వి. రాజన్న పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలో నూతనంగా నిర్మించిన 'రతన్ టాటా బ్లాక్ - విష్ణు స్కూల్ ఆఫ్ అప్లైడ్ మేనేజ్‌మెంట్' భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రతన్ టాటాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ.. విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని, ఏఐ సాంకేతికతతో తక్కువ సమయంలో క్లిష్టమైన సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. అనంతరం శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ విష్ణురాజు మాట్లాడుతూ.. మేనేజ్‌మెంట్ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ అత్యాధునిక వసతులతో ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రతినిధులు రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి వీరభద్ర సమేత జాతర ప్రారంభం





**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మే 02:** మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో శ్రీ భద్రకాళి వీరభద్ర సమేత ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం పందిరి వేసి గ్రామ పంచాయతీ దగ్గర నుండి ఆడపడచులు 101 బిందెలతో దేవుళ్ళకు జలాభిషేకం చేశారు. రాత్రి వేళల్లో అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు.భక్తులు దైవం మీద నమ్మకంతో కోరుకున్న కోరికలు తీరుతాయనిఎంత్రటి నిప్పుకణికల్లో నడుస్తూ తమ యొక్క భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని వీక్షించారు.కళ్యాణ మహోత్సవానికి మంత్రి రాక ఆదివారం రోజున జరిగే శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతారని ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆగ్రహం

**పటాన్‌చెరు , (మే 2 ప్రజాజ్యోతి):**



పటాన్‌చెరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారుల తీరుపై ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. స్థానికంగా జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని, అధికారుల పనితీరును నిలదీశారు. శాసన మండలి సభ్యుడిగా ఆయన ఈ ప్రాంత సమస్యలపై అధికారులను హెచ్చరించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 90 రోజుల ప్రగతి ప్రణాళిక కేవలం కాగితాల మీద, ప్రచారానికే పరిమితం కాకూడదని ఆయన స్పష్టం చేశారు. పథకాల అమలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.పటాన్‌చెరు ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న కాలుష్య నియంత్రణ విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన ఎండగట్టారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న కాలుష్య సమస్యను పరిష్కరించడంలో అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు.నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు:పథకాల అమలులో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని ఎమ్మెల్సీ హెచ్చరించారు. పనుల నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రతి రూపాయి ప్రజల ప్రయోజనం కోసం సక్రమంగా వినియోగించబడాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఎద్దుల వీర్య సేకరణ ఆవుల సంతానోత్పత్తి మెరుగుపరచడానికి,

# పాడి పరిశ్రమ అభివృద్ధికి కీలకం

**- ఇది రైతులకు ఆదాయం పెరగడానికి దోహదపడు పడుతుంది**





**కల్వూర్ 2.మే.ప్రజా జ్యోతి:**
బలమైన జాతి ఆవులను పెంచుకోవడానికి సహాయపడుతుంది. ఎద్దుల వీర్య సేకరణకృత్రిమ యోని (ఆర్టిఫిషల్ వాజినా ) పద్ధతి సాధారణం, ఇందులో రబ్బర్ గొట్టం, లైనర్, వీర్య ట్యూబ్, ఇన్సులేటింగ్ బ్యాగ్ ఉంటాయి. ఉపయోగానికి ముందు 45ళీ జ వేడి నీటితో నింపి, లూబ్రికేట్ చేసి, ఎద్దును డమ్మీ ఆవు వద్ద స్కలనం చేయించాలి. వీర్యాన్ని తీసి ప్రయోగశాలలో పరీక్షించి, ఇన్సులేట్ చేసి భద్రపరచాలి.

**రైతుల లాభాలు :**
పాడి పరిశ్రమ చిన్న రైతులు, భూమిలేని కూలీలకు 35-65% ఆదాయం అందిస్తుంది. ఎద్దుల పోటీలు లక్షల రూపాయలు ఇస్తాయి, ఉదా: నంద్యాల రైతు రూ.39 లక్షలు గెలుచుకుని 10 ఎకరాలు కొన్నాడు. వీర్యం అమ్మకం, మంచి ఆవుల పెంపకం ద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుంది.పాడి అభివృద్ధిభారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారు, జీడీపీ లో 4% దోహదం. ఎద్దుల వీర్యం ద్వారా మేలు జాతి ఆవులు పెంచుకోవడం, పాల దిగుబడి పెరుగుతుంది. పేడ, బయోగ్యాస్ వంటివి అదనపు ఆదాయం.ఆవుల ఆరోగ్యాలుసాధారణ రోగాలకు హోమియో మందులు తక్కువ ఖర్చుతో సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఉపయోగపడతాయి. ప్రామాణిక మార్గదర్శకాలు యాంటీబయాటిక్స్ దుర్వాడనాన్ని అరికట్టుతాయి. రోగనిర్ధారణకు వెట్‌రినరీ డాక్టర్ సలహా తీసుకోవాలి.లాభ-నష్టాలులాభాలు: మంచి జాతి ఆవులు, పాల ఆదాయం పెరుగుదల, పోటీలు/వీర్య అమ్మకం.నష్టాలు: సాంకేతికత అవసరం, శిక్షణ ఖర్చు, వీర్య నాణ్యత లేకపోతే విఫలం.

పాడి పరిశ్రమ సుస్థిర ఆదాయం ఇస్తుంది, కానీ ఆరోగ్య నిర్వహణ కీలకం.ఎద్దుల వీర్య సేకరణలో శుభ్రత, ఉష్ణోగ్రత నియంత్రణ, ఎద్దు ఆరోగ్యం కీలక జాగ్రత్తలు. తప్పులు వీర్య నాణ్యతను దెబ్బతీస్తాయి, సంతానోత్పత్తి విఫలం చేస్తాయి.పరికరాల శుభ్రత

కృత్రిమ యోని అన్ని భాగాలను (రబ్బర్ గొట్టం, లైనర్, ట్యూబ్) సూక్ష్మజీవి రహితంగా కడిగి, ఆరబ్బించాలి. లూబ్రికేట్‌కు స్టైరైల్ జెల్లీ మాత్రమే వాడాలి, ఇతర రసాలు నాణ్యత దెబ్బతీస్తాయి.ఉష్ణోగ్రత నియంత్రణఖాళీలో 45ళీ జ వేడి నీరు నింపాలి, సేకరణ తర్వాత వీర్యాన్ని ఇన్సులేటింగ్ బ్యాగ్‌లో శరీర ఉష్ణోగ్రత (37ళీ జ)లో ఉంచాలి. చల్లదనం లేదా వేడెక్కడం వీర్య కణాలను చంపుతుంది.?

**సేకరణ పద్ధతి :**
డమ్మీ ఆవు మీద 45ళీ కోణంలో కృత్రిమ యోని ఉంచి, ఎద్దు స్కలనం చేయించాలి. వీర్యాన్ని తక్షణం తీసి మూత పెట్టి ప్రయోగశాలకు తీసుకెళ్లాలి, 60 నిమిషాల్లోపు పరీక్షించాలి.ఎద్దు ఆరోగ్యంఆరోగ్యవంతమైన, వయస్సు 2-5 సంవత్సరాల ఎద్దును మాత్రమే ఉపయోగించాలి; రోగాలు, ఒత్తిడి ఉంటే నివారించాలి. వ్యాయామం, మంచి ఆహారం ఇచ్చి స్కలనం శిక్షణ ఇవ్వాలి.

**ఇతర జాగ్రత్తలు :**
రబ్బరు బ్యాండ్లతో గట్టిగా బిగించాలి, ట్యూబ్ స్థిరంగా ఉంచాలి. సేకరణ తర్వాథ వెంటనే నాణ్యత పరీక్షలు (సంఖ్య, చలనం) చేయాలి. వెట్‌రినరీ నిపుణుడు మార్గదర్శకత్వం తప్పనిసరి.ఎద్దుల వీర్య సేకరణ తర్వాత నిల్వ పద్ధతులు వీర్య కణాల జీవశక్తిని కాపాడటానికి కీలకం. సరైన పరీక్షలు, ఫ్రాజిలేషన్, లిక్విడ్ లేదా ఫ్రోజెన్ నిల్వ ద్వారా 6-12 నెలల వరకు

**భద్రపరచవచ్చు:**
తక్షణ పరీక్షలుసేకరణ తర్వాత వెంటనే (60 నిమిషాల్లో) వీర్యాన్ని మైక్రోస్కోప్‌లో పరీక్షించి సంఖ్య, చలనశీలత, రూపాన్ని చూడాలి. మూత పెట్టి ఇన్సులేటింగ్ బ్యాగ్‌లో 37ళీ జ ఉష్ణోగ్రతలో ఉంచి ప్రయోగశాలకు తీసుకెళ్లాలి.ఫ్రాజిలేషన్ ప్రక్రియఎక్స్‌టెండర్ (గ్లూకోజ్, ఎగ్ యోల్క్ లేదా గ్లిసరాల్ మిశ్రమం)తో వీర్యాన్ని కలపాలి. ఇది కణాలను రక్షించి, ఫ్రీజింగ్ సమయంలో జలాంతర్గత దెబ్బను తగ్గిస్తుంది. సాధారణంగా 10% గ్లిసరాల్ ఉపయోగిస్తారు. లిక్విడ్ నిల్వస్కలనం తర్వాత 4-6 రోజుల వరకు 5ళీ జ రిఫ్రిజిరేటర్‌లో భద్రపరచవచ్చు. ఎక్స్‌టెండర్‌తో కలిపి రోజూ కదిలించి ఆక్సిజన్ అందించాలి. ఐ (కృత్రిమ గర్భధారణ)కు సమీపంలో ఉపయోగకరం.ఫ్రోజెన్ నిల్వఫ్రాజిలేటెడ్ వీర్యాన్ని స్ట్రాలు లేదా పెల్లెట్‌లుగా -196ళీ జ లిక్విడ్ నైట్రోజన్‌లో ఫ్రీజ్ చేయాలి. మొదట -80ళీ జ వరకు మెల్లగా చల్లార్చి, తర్వాత (ఎల్ ఎన్ 2)లో భద్రపరచాలి. ఇది సంవత్సరాల తరబడి ఉపయోగించవచ్చు.

**జాగ్రత్తలు :**
స్టైరైల్ పరికరాలు, చలన రహిత చోటు, లెనే 2 సరఫరా నిరంతరం ఉండాలి. థావింగ్‌కు 37ళీ జ వాటర్ బాత్ వాడాలి. వెట్‌రినరీ నిపుణుడు మార్గదర్శనం తప్పనిసరి.ఎద్దుల వీర్య సేకరణ తర్వాత నిల్వ పద్ధతులు వీర్య కణాల జీవశక్తిని కాపాడటానికి కీలకం. సరైన పరీక్షలు, ఫ్రాజిలేషన్, లిక్విడ్ లేదా ఫ్రోజెన్ నిల్వ ద్వారా 6-12 నెలల వరకు భద్రపరచవచ్చు.తక్షణ పరీక్షలుసేకరణ తర్వాత వెంటనే (60 నిమిషాల్లో) వీర్యాన్ని మైక్రోస్కోప్‌లో పరీక్షించి సంఖ్య, చలనశీలత, రూపాన్ని చూడాలి. మూత పెట్టి ఇన్సులేటింగ్ బ్యాగ్‌లో 37ళీ జ ఉష్ణోగ్రతలో ఉంచి ప్రయోగశాలకు తీసుకెళ్లాలి.ఫ్రాజిలేషన్ ప్రక్రియఎక్స్‌టెండర్ (గ్లూకోజ్, ఎగ్ యోల్క్ లేదా గ్లిసరాల్ మిశ్రమం)తో వీర్యాన్ని కలపాలి. ఇది కణాలను రక్షించి, ఫ్రీజింగ్ సమయంలో జలాంతర్గత దెబ్బను తగ్గిస్తుంది. సాధారణంగా 10% గ్లిసరాల్ ఉపయోగిస్తారు.లిక్విడ్ నిల్వస్కలనం తర్వాత 4-6 రోజుల వరకు 5ళీ జ రిఫ్రిజిరేటర్‌లో భద్రపరచవచ్చు. ఎక్స్‌టెండర్‌తో కలిపి రోజూ కదిలించి ఆక్సిజన్ అందించాలి. (కృత్రిమ గర్భధారణ)కు సమీపంలో ఉపయోగకరం.ఫ్రోజెన్ నిల్వఫ్రాజిలేటెడ్ వీర్యాన్ని స్ట్రాలు లేదా పెల్లెట్‌లుగా -196ళీ జ లిక్విడ్ నైట్రోజన్‌లో ఫ్రీజ్ చేయాలి. మొదట -80ళీ జ వరకు మెల్లగా చల్లార్చి, తర్వాత లన్ 2లో భద్రపరచాలి. ఇది సంవత్సరాల తరబడి ఉపయోగించవచ్చు.

**జాగ్రత్తలు :**
స్టైరైల్ పరికరాలు, చలన రహిత చోటు, లన్ 2 సరఫరా నిరంతరం ఉండాలి. థావింగ్‌కు 37ళీ జ వాటర్ బాత్ వాడాలి. వెట్‌రినరీ నిపుణుడు మార్గదర్శనం తప్పనిసరి.?ఎద్దులు పెంచడం పాడి రైతులకు వ్యవసాయంలో సహకారం, అదనపు ఆదాయం అందిస్తుంది. ఆవుల పెంచడంలో పాల ఉత్పత్తి లాభదాయకమైనప్పటికీ, వ్యాధులు, ఖర్చులు నష్టాలకు కారణమవుతాయి. ఎద్దుల పెంచిన లాభాలువరి గడ్డి సేకరణలో బేలర్ యంత్రాలతో పోలి తక్కువ ఖర్చు, కూలీలపై ఆధారపడకుండా పని సులభం. గడ్డి కట్టలు విక్రయంతో అదనపు ఆదాయం, పశుగ్రాసం కొరత లేకుండా భూసారం కాపాడటం. ట్రాక్టర్ లేని రైతులకు ఆధునిక యంత్రాలకు ప్రత్యామ్నాయంగా వ్యవసాయ పనుల్లో ఉపయోగం. ఆవుల పెంచిన లాభనష్టాలులాభాలు: పాల దిగుబడితో రోజువారీ ఆదాయం, మాంసం - త్వక్ విక్రయాలు.నష్టాలు: దాణా, పచ్చిగడ్డి, సంరక్షణ ఖర్చులు ఎక్కువ; వేసవిలో పాల దిగుబడి తగ్గుతుంది. రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు సోకే ప్రమాదం, ఆర్థిక భారం పెరుగుతుంది.

**ఆవులకు వచ్చే సాధారణ వ్యాధులు :**
పొదుగువాపు (మాస్టైటిస్): పాల దిగుబడి పూర్తిగా ఆగిపోవటం, జ్వరం, రక్తం కలిసిన ద్రవాలు; ఆర్థిక నష్టం ఎక్కువ. గాలికుంటు (ఫుట్ అండ్ మౌత్): వైరస్ వల్ల నోటి-కాలు పొడిచి, ఆకలి లేకపోవడం; వర్షాకాలంలో తీవ్రం.రాబీస్, రింగ్వార్మ్: జ్వరం, నోటి నుండి నురుగు, మానవులకు కూడా సంక్రమణ ప్రమాదం. ఆవుల పాల ఉత్పత్తిని పెంచడానికి సమతుల్య ఆహారం, సరైన సంరక్షణ అవసరం. ఇవి పాటిస్తే దిగుబడి 20-30% పెరగవచ్చు.

**సమతుల్య ఆహార చిట్కాలు :**
రోజుకు 20-25 కేజీల పచ్చిగడ్డి (సోర్గం, నెపియర్, లూసర్న్ కలపండి), 4-8 కేజీల సమీకృత దాణా (ప్రతి 2.5 లీ. పాలకు 1 కేజీ). పొడి మేత సాయంత్రం పాలు పితికిన తర్వాత ఇవ్వండి; బెల్లం 200 గ్రాములు రోజువారీగా కలపండి. సైలేజ్ మేత ఇస్తే పోషకాలు ఎక్కువగా లభిస్తాయి, పాల దిగుబడి పెరుగుతుంది. ఇంటి చిట్కాలు మరియు ఔషధాలుఆముదంంవెల్లుల్లి పొట్టు (కచ్చాపచ్చా దంచి) లేదా డ్రై జింజర్ంజీలకర్రంసోంపుంనువ్వుంబెల్లంంమస్టర్డ్ ఆయిల్ మిశ్రమం (వారానికి 2 రోజులు). ఆయుర్వేద పద్ధతులతో గోమూరలు, జ్వరాలు నివారించి పాల పెంపుకోవచ్చు.

**సంరక్షణ చిట్కాలు :**
శుభ్రమైన నీరు నిరంతరం, తొట్టెలు సున్నం పూసి శుభ్రం చేయండి; ఒకే వ్యక్తి ఒకే సమయానికి పాలు పితికండి. మేతకు 2-3 గంటలు వదలండి, దోమలు-ఈగలు దూరం చేయండి; మానసిక ప్రశాంతత కోసం కదలిక అవసరం. ఆవులకు ఉత్తమ పోషణ కల్గించే గడ్డి రకాలు ప్రోటీన్, జీవనాసకాలు అధికంగా ఉండే వాటిని ఎంచుకోవాలి. ఇవి పాల ఉత్పత్తి పెంచి, ఆరోగ్యాన్ని కాపాడతాయి.

**ఉత్తమ గడ్డి రకాలు :**
జుంజుబా గడ్డి (జీఉఅయిబమ్ఘు/జింజువా): 14.5% ప్రోటీన్, మెత్త పోచలు ఆవులు ఇష్టపడతాయి; 45 రోజుల తర్వాత ప్రతి 35 రోజులకు కోత, తక్కువ ఖర్చు. నెపియర్ గడ్డి (హైబ్రిడ్ నాపైర్ - జూ-4, జూ-5, సూపర్ నాపైర్ ): అధిక దిగుబడి, పచ్చిమేత సమృద్ధి; తొలకరి సీజన్‌కు అనువు, ఏడాది పొడవునా పంట. అంజన్ గడ్డి, పార గడ్డి: పోషకాలు ఎక్కువ, సులభ సాగు; ఆవులకు బలం, పాల పెంపు.

**సాగు చిట్కాలు :**
ఒక ఎకరాలో 10,000-15,000 మొక్కలు నాటండి; మట్టిలో బాగా నీరు, కరువు సహనం ఉన్న రకాలు ఎంచుకోండి. ఆవులకు రోజుకు 20-25 కేజీలు ఇవ్వండి, ఇతర గడ్డులతో కలపండి (ఉదా: లూసర్న్, జూఖీ గడ్డి 28% ప్రోటీన్). డెయిరీ ఫామ్‌లలో 3-5 రకాలు మిక్స్ చేస్తే పోషణ సమతుల్యం, వ్యాధులు తగ్గుతాయి. రైతులు సమతుల్య ఆహార పద్ధతులు పాటించి ఉన్నతమైన సలహాలను పశు వైద్యుల ద్వారా పొంది పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ముందుండి సహాయ సహకారాలు అందించడానికి ప్రత్యేక రైతు ముందుకు రావాలని తమ అభివృద్ధి కొరకు పాటుపడాలని సూచనలు సలహాలు అభివృద్ధిలో నుండి కోరుచున్నారు.

# ఇటుక బట్టీని ఆకస్మిక తనిఖీ

**- చేసిన జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి జి.కవిత దేవి**



**జహీరాబాద్, మే 02(ప్రజా జ్యోతి న్యూస్):** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో జహీరాబాద్ మండల కేంద్రంలోని అర్జున్నాయక్ తండా సమీపం లోని ఇటుక బట్టీని జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి జి.కవిత దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడినారు. పిల్లలు ఇటుకలను లారిలో ఎక్కించడానికి సహాయ పడినామని తెలియజేయగా, తల్లిదండ్రులు మాత్రం స్కూళ్లకు సెలవులు ఉన్నందున ఇక్కడ మావద్దే ఉంటున్నారని పేర్కొన్నారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే బాలకార్మిక నిరోధక చట్టం కింద కఠిన శిక్షలకు లోనవు తారని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 2:** నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్గా శనివారం బాధ్యతలు స్వీకరించిన ప్రశాంతి, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రశాంతి మాట్లాడుతూ.. నారాయణఖేడ్ పట్టణ అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మహేష్ చౌహన్, షారుక్ ఖాన్, బాణాపురం రాజు, వివేకానంద, లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, సుబూర్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్సై చైతన్య కిరణ్ పుట్టినరోజు వేడుకలు



**రాయికోడ్ మే 2(ప్రజాజ్యోతి):** స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న చైతన్య కిరణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, స్నేహితులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు ఆనందోత్సాహాలతో నిండిపోయాయి. ఈ సందర్భంగా సహచరులు మాట్లాడుతూ.. ఎస్సై చైతన్య కిరణ్ ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు.అలాగే ఆయన నాయకత్వంలో రాయికోడ్ ప్రాంతంలో శాంతి భద్రతలు మెరుగ్గా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంలో ఆయన ముందుంటారని పేర్కొన్నారు. మండల,స్థానిక ప్రజలు కూడా ఎస్సైకి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, మరెన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలు ఆప్యాయత, ఆనందం మధ్య స్నేహపూర్వక వాతావరణంలో ముగిశాయి.

# స్నేహానికి నిదర్శనం మృత మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన 10వ తరగతి మిత్రులు

**- కష్టకాలంలో తోడుగా ఉంటామని మాటిచ్చిన 2003--04 బ్యాచ్ క్లాస్‌మేట్స్**



**జహీరాబాద్ మే 02(ప్రజా జ్యోతి న్యూస్):** సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కోహీర్ మండలం చింతలగట్టు గ్రామంలో హృదయాన్ని తాకే ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ ఇటీవల హార్ట్ స్ట్రోక్‌తో ఆకస్మికంగా మృతి చెందాడు. కుటుంబానికి అతడే ప్రధాన ఆదారం కావడం తో భార్యతో పాటు నలుగురు చిన్నారులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుటుంబం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులనుఎదుర్కొంటోంది.ఈ దుర్వార్త తెలుసుకున్న సర్వర్ 10వ తరగతి స్నేహితులు వెంటనే స్పందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమకు తోచినంతగా విరాళాలు సేకరించి శుక్రవారం రాత్రి మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి అండగా నిలిచారు. అంతే కాకుండా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, తమ వంతు సహాయం ఎల్లప్పుడూ కొనసాగుతుందని మిత్రులు హామీ ఇచ్చారు. కష్టకాలంలో స్నేహితులు ముందుకు రావడం నిజమైన స్నేహబంధానికి నిదర్శనమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ సహాయక కార్యక్రమం లో దిగ్వాల్ లో చదువుకున్న 2003--2004 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు, చింతలగట్టు గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. స్నేహితుల ఈ సహాయం మృతుడి కుటుంబానికి కొంత ఊరటను కలిగించగా, సమాజంలో మానవత్వం ఇంకా నిలిచివుందని మరోసారి నిరూపించింది.

# కాంగ్రెస్ ప్రజాపాలనపై బిఆర్ఎస్ సర్పంచ్ ప్రశంసలు



**అందోలు మే02, (ప్రజాజ్యోతి):** జోగిపేట శ్రీరామ ఫంక్షన్ హాలులో జరిగిన నియోజకవర్గ స్థాయి 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ జైపాల్ నాయక్ కాంగ్రెస్ ప్రజా పాలనపై ప్రశంసలు కురిపించారు. పాలనలో ప్రతిష్టాత్మక మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో (మార్చి 6, 2026 నుండి జూన్ 12, 2026 వరకు) భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జోగిపేట లో శనివారం జరిగిన నియోజకవర్గస్థాయి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచులు ఎవరైనా మాట్లాడాలని సమావేశ నిర్వాహకులు కోరగా.. బిఆర్ఎస్ పార్టీ కి చెందిన బొమ్మ రెడ్డి గూడెం సర్పంచ్ జైపాల్ నాయక్ ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పై స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో, పట్టణాల్లో పనులు చురుకు జరుగుతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం మంచి ఫలితాలను సాధిస్తుందని, పూర్తిస్థాయిలో అమలు అయితే మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ధి పక్కాగా జరుగుతుందన్నారు. అనంతరం అందోలు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు అందుకోసం మంత్రి చేస్తున్న కృషిని సర్పంచ్ జైపాల్ నాయక్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, జోగిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, నియోజకవర్గ స్థాయి నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

**-ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో సర్పంచ్ సునీత మహిపాల్**



**అందోలు, మే02, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని సర్పంచ్ సునీత మహిపాల్ అన్నారు. అందోలు మండల పరిధిలోని కన్సాన్ పల్లి లో మాజీ ఏఎంసీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి, అందోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు కృష్ణ లతో కలిసి సర్పంచ్ సునీత మహిపాల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించినట్లు తెలిపారు. ధాన్యం అమ్మే విషయంలో రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవద్దని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించిందని అన్నారు. రైతులు పండించిన పంట ఏ గ్రేడ్ దొడ్డు వడ్లు రకానికి రూ.2389, సాధారణ రకానికి 2369 అందిస్తుందని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ ను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటయ్య, కలపల్లి కవితా ప్రభు, దేవునూరి లక్ష్మీ సదానందం, వని మోహన్, మాజీ ఎంపిటీసి బాలయ్య, దుర్గయ్య, పిఏసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో సర్పంచ్ సునీత మహిపాల్**



**అందోలు, మే02, (ప్రజాజ్యోతి):** పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ సునీత మహిపాల్ అన్నారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ సునీత మహిపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, వీరన్న, క్రిష్ణ, రమేష్ లతో కలిసి కాడెం నిర్మల, దేవయ్య ల నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మైపాల్ మాట్లాడుతూ.. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. గత ప్రభుత్వంలో మండల కేంద్రాల్లో మాత్రమే ఇండ్ల నిర్మాణాలు జరిగాయని, కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని అన్నారు. అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారన్నారు. శనివారం అట్టహాసంగా సాగిన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం వేడుకలో ఉప సర్పంచ్ పెంటయ్య, కల్లపల్లి కవితా ప్రభు, దేవునూరి లక్ష్మీ సదానందం, వని మోహన్, రమాదేవి దుర్గయ్య, మాజీ ఎంపిటీసీ బాలయ్య, నాయకులు ఉసిరికపల్లి యాదయ్య, నాగభూషణం, వెంకయ్య, ఈశ్వరయ్య, దుర్గయ్య, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్ లో నియోజకవర్గస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ఉచితంగా మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ కలెక్షన్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు 195.18 కోట్ల విలువైన బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో జ్యోతి, ఆర్డిఓ రాజేందర్, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్మన్లు కూన వనిత, అంజమ్మ, మున్సిపల్ కౌన్సిలర్ లు ,సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి, శివాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో జనాభా గణన కార్యక్రమం నిర్వహించాలి

**-కొండాపూర్ తాసిల్దార్ అశోక్**



**కొండాపూర్ ప్రజా జ్యోతి :** మండలంలోని జనగణన (సెన్సెస్ -2027) కు నియామకమైన సూపర్వైజర్లకు ఎన్యూమరేటర్ లకు సంయుక్త ఇంటర్నేషనల్ పాఠశాలలో రెండో విడత 3 రోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ప్రారంభం చేశారు.ఈ 3 రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమం ప్రారంభ సమావేశంలో కొండాపూర్ తహశీల్దార్ (ఛార్జ్ ఆఫీసర్) అశోక్ మండల విద్యాధికారి దశరథ్,ఏ ఎస్ ఓ లావణ్య,ఫీల్డ్ ట్రైనర్లు ప్రవీణ్ కుమార్,రవీందర్,కిషోర్ కంప్యూటర్ ఆపరేటర్ లు,సూపర్ వైజర్లు,ఎన్యూమరేట్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాసిల్దార్అశోక్ కొండాపూర్ మండల విద్యాధికారి శ్రీ.దశరథ్ సార్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం లో అన్ని అంశాలు నేర్చుకొని, అనుమానాలు సందేహాలు నివృత్తి చేసుకోవాలని మీకు కేటాయించిన ఇళ్లను జనగణన లో మిస్ కాకుండా జాగ్రత్తగా క్షేత్ర స్థాయిలో జనాభా గణన కార్యక్రమం నిర్వహించాలని ,ప్రతి సూపర్ వైజర్,ఎన్యూమరేటర్ తప్పకుండా సెల్ఫ్ ఎన్యూమరేషన్ (ఎస్ ఈ )చేసుకోవాలని తెలిపారు.ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం తదుపరి ఫీల్డ్ లెవెల్ లో ఖచ్చితమైన సమాచార సేకరణ చేయాలని,మండలం లో జనగణన 2027 నువిజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా జరిగిన పోలేరమ్మ జాతరలో పాల్గొన్న నాయకులు



**మనూర్, మే 2 (ప్రజాజ్యోతి):** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలంలోని దుధగొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ దేవాలయానికి ఘనంగా అంగరంగవైభవంగా గత మూడు రోజులుగా పోలేరమ్మ జాతర కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన యువ నాయకులు జిల్లా జనరల్ సెక్రటరీ కోనాపూర్ చంద్రశేఖర్, తోర్నాల్ గ్రామ సర్పంచ్ సంగమేష్ పాటిల్, సుభాష్ పటేల్, ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్ , చందు పటేల్, గ్రామ ఉప సర్పంచ్ అనిల్ పటేల్, శ్రీను పటేల్, సంకేత్, అరుణ్ మరియు గ్రామ కార్యనిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**రైతులు యూరియా వాడకని తగ్గించాలి**

**- డాక్టర్ కె శైలజ**



**కొండాపూర్ ప్రజా జ్యోతి:** ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"అనే ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలోని మందాపూర్ గ్రామంలో రైతుల పొలాల్లో శనివారం నిర్వహించారు.జరిగింది.ఈ కార్యక్రమముల రైతులను ఉద్దేశించి వ్యవసాయం లో తగిన మెలకువలను, ఎరువుల మోతాదును ముఖ్యంగ యురియను తగ్గించి వాడటం అలాగే పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు, రసం పీల్చు పురుగుల నివారణ, సూక్ష్మదాతులోపాలను,మట్టి నమూన ఎలా తీయాలి? అని క్షేత్ర ప్రద్యునను రైతులకు చూపించడం జరిగింది. అలే కాకుండ మట్టి పరిక్ష ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది.ఉద్యాన పంటల ప్రాముఖ్యతను డా. కె. చైతన్య రైతులకు వివరించారు.ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ. మధు సుధన్ సర్పంచ్ ఎస్. సంగమేశ్వర్, వార్డ్ మెంబర్ మైబూల్,రైతులు శివరాములు, సిద్దయ్య, యాదయ్య తదితరు పాలన్నారు.

# సదాశివపేటలో తీరని విషాదం వారం వ్యవధిలోనే ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** సదాశివపేటలో విషాద చాయలు అలుముకున్నాయి. వారం రోజుల వ్యవధిలోనే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. కన్నతల్లిదండ్రుల మరణాన్ని తట్టుకోలేక, ఆ బాధను దిగమింగుకోలేక వారి కుమారుడు మధు కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు.సంగారెడ్డి జిల్లా సదాశివపేట 7వ వార్డులో కొన్ని రోజుల క్రితం జరిగిన ఘోరం మరువకముందే మరో విషాదం చోటుచేసుకుంది. కొద్దిరోజుల క్రితం అనుమానంతో భార్యను అతి కిరాతకంగా చంపిన భర్త, ఆ తర్వాత తానూ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో పట్టణంలో ఈ ఘటన పెద్ద సంచలనంగా మారింది.?అయితే, కళ్లముందే తల్లిదండ్రులు దూరమవ్వడం, ఆ భయానక దృశ్యాల నుంచి కోలుకోలేకపోయిన వారి కుమారుడు మధు, తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. తల్లిదండ్రుల మరణం కలిగించిన శోకాన్ని భరించలేక, జీవితంపై విరక్తితో నేడు పట్టణంలోని తేజ వెంచర్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు



రామచంద్రపురం(మే 2 ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఎమ్మెల్యేను క్యాంప్ ఆఫీసులో శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా జర్నలిస్టులు కలవడం జరిగింది. చార్మినార్, ఎక్స్ ప్రెస్ చీఫ్ బ్యూరో షేక్ మహబూబ్, ప్రజా జ్యోతి రిపోర్టర్ మహిపాల్ రెడ్డి,హమారా చార్మినార్ సంగాడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎస్ రవీందర్ మైనార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ షకీల్ లడ్డ అమీన్పూర్ మాజీ కోఆప్షన్ మహ్మద్ ఇనుస్, మహమ్మద్ మోహిన్, తదులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న టిపిసిసి ఎక్స్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కె. భీమయ్య

### - అవార్డు ఇచ్చిన సందర్భంగా మిత్ర బృందం భీమయ్యను ఘనంగా శాలువాతో సన్మానం



జహీరాబాద్, మే 02 (ప్రజా జ్యోతి న్యూస్): నియోజకవర్గం పట్టణ పరిధిలోని రాంనగర్ చెందిన టిపిసిసి ఎక్స్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌కె భీమయ్య కు దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మిత్రులు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నరసింహ రెడ్డి, 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ జమీలుద్దీన్ ఎక్స్ వైస్ ఎంపీపీ, వి రాములు, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, నాయకులు కే సుభాష్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ కాసింపూర్ రాజు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి గుంటలో మునిగి విద్యార్థి మృతి

### ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్



కొల్చారం( ప్రజాజ్యోతి), మే 2 : స్నానం చేస్తుండగా ప్రమాద వశాత్తు నీటి గుంటలో పడి ఓ విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన శనివారం మండలంలోని పోతిరెడ్డిపల్లి లో చోటుచేసుకుంది. గ్రామ స్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా గ్రామానికి చెందిన మన్నే నాగరాజు ( 14) ఉదయం తన స్నేహితులైన నిరుడి ప్రశాంత్ మరియు సార చైతన్య లతో కలిసి పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులోని మన్నే కిష్టయ్య వ్యవసాయ భూమిలో అగ్రికల్చరల్ పామ్ పాండ్ నీటి గుంతలో స్నానం చేస్తుండగా మన్నే నాగరాజ్ ప్రమాదవశాత్తు నీటి గుంతలో మునిగిపోయి మరణించినాడు. మృతుడి తల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ తెలిపారు.

# నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం మా ప్రభుత్వ బాధ్యత

- ప్రైవేటు ఆసుపత్రిలో లక్షల్లో దొరికే వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్నాం
- 90 శాతం వైద్య సేవలు జిల్లా స్థాయిలోనే అందించేందుకు కృషి
- అత్యవసర పరిస్థితుల్లో సేవలందించేందుకు ట్రామా కేర్ సెంటర్ల బలోపేతం
- మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- అందోలు ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా మారాలి-త్వరలో 'లా', ఫార్మసీ కళాశాలల ఏర్పాటు
- రూ.200 కోట్లతో సింగూర్ కెనాల్ సిసి లైనింగ్ పనులు-త్వరలో పెద్దారెడ్డిపేటలో ఎత్తిపోతల పథకం ఏర్పాటు
- నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సమావేశంలో మంత్రి దామోదర



అందోలు, మే02, (ప్రజాజ్యోతి): ప్రజలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. శనివారం జోగిపేట లోని శ్రీరామ ఫంక్షన్ హాలులో జరిగిన నియోజకవర్గస్థాయి 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో మంత్రి దామోదర పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన '99 రోజుల ప్రగతి ప్రణాళిక'లో చేపట్టిన పనులను ఆయా విభాగాల అధికారులు కూలంకషంగా వివరించారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పనితీరును, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి మాట్లాడుతూ.. సమాజం పరిడవిల్లాలి అన్నా.. సమాజంలో మార్పు రావాలన్నా.. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, ఆరోగ్య భద్రత ఏ కుటుంబం అయినా కోరుకుంటుందని, వారి కొడుకు కూతురు ప్రయోజకులు కావాలనే ఆలోచన చేస్తారు. అందుకోసం ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. విద్య వైద్యం అనేవి ప్రభుత్వం బాధ్యత. ప్రయివేటు ఆసుపత్రిలో లక్షల్లో దొరికే వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇటీవల ఉస్మానియా ఆసుపత్రిలో 19మాసాల బాలునికి లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ పూర్తి ఉచితంగా జరిగిందని, ఇదే వైద్యానికి బయట ప్రయివేటు ఆసుపత్రిలో 50లక్షలు ఖర్చు అయ్యేదన్నారు. 10 లక్షల విలువ చేసే ఐవిఎఫ్ సేవలు సర్కారు ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అందోలు ప్రాంతంలో 70కోట్ల రూ.లతో నర్సింగ్ కళాశాల, 150పడకల ఆసుపత్రి, వట్పల్లి కేంద్రంగా 30పడకల ఆసుపత్రి, కంకోల్ లో పిఎచ్ సి, అల్లాదుర్గ్ లో 24/7 వైద్య సేవలు అందించే పిఎచ్ సి, సుల్తాన్ పూర్ లో పిహెచ్ సి, కస్తూర్బా, సంగారెడ్డి జోగిపేట మధ్యలో జెఎన్టియూ, 200 కోట్లతో బస్వాపూర్ ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మునిపల్లి ప్రాంతానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, అగ్రికల్చరల్, పాలిటెక్నిక్ వంటి విద్యాలయాలతో మన ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్ గా మారాలి. ఇక్కడ 'లా' కాలేజ్ కూడా కావాలి. ఈ ప్రాంతానికి చుట్టుపక్కల ఉన్న కంపెనీలు చేత ఇక్కడ ఉన్న స్కూల్లు, కాలేజీల్లో అవసరమైన రిపేర్లు, సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ ప్రాంతంలో రాబోయే తరాలకు మెరుగైన వసతుల కల్పన జరుగుతోందని అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు నైపుణ్యం తో కూడిన విద్య ను అందించాలని అంటారు. నైపుణ్యం తో కూడిన విద్యతోనే ప్రపంచంలో ఎక్కడైనా రాణించగలరని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం, అదేవిధంగా 200 కోట్ల రూపాయల నిధులతో సింగూర్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. పెద్దారెడ్డిపేటలో ఎత్తిపోతల పథకం ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 106 డయాలసిస్ సెంటర్లు ఉన్నాయని త్వరలో మరికొన్నింటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతీ 25కి.మీ లకు ఓ ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఎక్కడ ప్రమాదం జరిగినా 15 నిమిషాల్లో వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహిళల సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఇందులో భాగంగా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. వడ్డీ లేని రుణాల ను అందజేస్తున్నాం. మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులను కేటాయిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటును ప్రజా ప్రభుత్వం అందజేస్తుందని, మహిళా సాధికారత కోసం వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 2 లక్షల జీవిత భీమా, ప్రత్యేకించి బాలికల చదువుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఓ బిడ్డగా.. చెల్లిగా.. అక్కగా.. అమ్మగా.. కుటుంబంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది అన్నారు. ఈ ప్రభుత్వము మీ ప్రభుత్వం అని మీ ఆలోచనలు, అవసరాలు ప్రభుత్వ ప్రతినిధులతో పంచుకోవాలన్నారు.

**నాయకుడు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలి :**

రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజంకానీ మన పేరు చరిత్రలో నిలిచిపోయే పనులు చేపట్టాలి. నాయకత్వంలో పారదర్శకత ఉండాలి. నాయకుడు ఆదర్శవంతంగా ఉండాలి. నమ్మించి మోసం చేయొద్దు. డబ్బులు, పవర్ ముఖ్యం కాదు. ఈనాటికీ మనం వైఎస్ రాజశేఖరరెడ్డి, ఇందిరమ్మ, నెహ్రూలను గుర్తు చేసుకుంటున్నాం. ఇందుకు వారి నాయకత్వం, దార్శనికతయే కారణం అన్నారు. డబ్బే సర్వం కాదు, అబద్దాలు చెప్పి దాటవేసే ధోరణి సరి కాదు. సమాజానికి, జాతికి తిరిగి ఏం చెల్లించామనేది ముఖ్యం. ప్రజల మన్ననలు పొందడానికి సమాజంలో మనం చేసిన పనులు చిరస్థాయిగా నిలిచిపోయేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికార్లులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా బీజేపీ జెండా ఆవిష్కరణ

**-హాజరైన తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షులు రరామ్ చందర్ రావు**

**-మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు**





**రామాయంపేట, మార్చి 2, ప్రజా జ్యోతి రామాయంపేటః** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. స్థానిక బీజేపీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మరియు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నేతలు స్పష్టం చేశారు. ఎన్నికల అనంతరం తొలిసారి హైదరాబాద్‌కు వస్తున్న ప్రధాని, సుమారు రూ. 8 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. ఈ పర్యటన రాష్ట్ర ప్రగతిలో మైలురాయిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.ఇటీవల కురిసిన వడగళ్ల వానలకు రామాయంపేట, చేగుంట పరిసరాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని రఘునందన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు ?30 వేల వరకు పెట్టుబడి పెట్టిన అన్నదాతలు నేడు కన్నీరు పెడుతున్నారని, రేవంత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎకరాకు తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు.అదేవిధంగా, ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని ప్రస్తుత ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నేతలు సూచించారు. గత ప్రభుత్వం మాట తప్పిందని, ప్రస్తుత పాలకులు కూడా వాగ్దానాలకే పరిమితం కాకుండా సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ?పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మెదక్ జిల్లా భాజపా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు చిన్నమైన శ్రీనివాస్ గడ్డం శ్రీనివాస్ పంజా విజయ్ కుమార్ సర్పంచ్లు గొల్లపల్లి నవీన్ గౌడ్ బక్కయ్య గారి యాదగిరి దంతేపల్లి సర్పంచ్ మస్కూరి బాలరాజు పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి పబ్బ సత్యం గోపిశెట్టి రమణ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలి

**– కొనుగోలు కేంద్రాల్లో జాప్యం లేకుండా సేవలు అందించాలి**

**- రైతులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్ సమస్యలపై వెంటనే స్పందన**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ - జిల్లా. అదనపు కలెక్టర్ నగేష్**





**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే2ః** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధ్యానం కొనుగోళ్లు చేపట్టాలని లిజిల్లా అధ్నపు.కలెక్టర్ నగేష్ అన్నారు.శనివారం, జిల్లాలోని కౌడిపల్లి మండల్ లోని రాయలపూర్ గ్రామంలో గల పాక్స్ సెంటర్ ని అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించి సెంటర్లో గల రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం మరియు రైతులతో రైతులతో మాట్లాడారు.కేంద్రాల్లో టోకెన్ల జారీ, తూకం, తేమ పరీక్షలు సరైన విధంగా వేగంగా జరుగుతున్నాయా అనే విషయాలను పరిశీలించారు. ధాన్యం బస్తాల లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగంగా పూర్తయ్యేలా తగిన హమాలీలు, వాహనాల ద్వారా సకాలంలో సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం కాకుండా చూడాలని, రైతులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రైతు, ధ్యానం కొనుగోళ్ల వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి, చెల్లింపులు 48 గంటల లోగా జరిగేలా చూడాలన్నారు.అదే విధంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో మౌలిక వసతులను సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, రైతులు, కేంద్ర నిర్వాహకులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అర్హుందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

**- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: సుహాసిని రెడ్డి.!**

**- నర్సాపూర్‌లో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' సమీక్ష**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికీ చేరినప్పుడే 'ప్రజా పాలన' ఆశయం నెరవేరుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ పరిధిలోని వైపర్ ఫార్మా కళాశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు.. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో పాలనను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.

**సమిష్టి కృషితోనే ప్రగతిః**
స్థానిక సంస్థల ద్వారా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామనీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మి అన్నారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీఓ రామకృష్ణ వివిధ శాఖల వారీగా అమలువుతున్న పథకాల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**హెల్మెట్ తప్పనిసరి: డీఎస్పీః**
రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాయి కుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జాన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పూడికతీతతో చెరువుల పునరుద్ధరణ

హైదరాబాద్, మే 2

రాష్ట్రవ్యాప్తంగా చెరువులను పునరుద్ధరించడానికి పూడికతీత కార్యక్రమం చేపట్టాలని, ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని నీటిపారుదల శాఖ కార్యదర్శి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం జలసౌధలో తెలంగాణ రైతు, కూలీ సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, కమిషన్ సభ్యులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్లు తక్షణం చెరువుల పునరుద్ధరణ కోసం కమిటీలు వేయాలని, ఇందులో రైతులను సభ్యులుగా తీసుకోవాలని సూచించారు. వానాకాలంలో లోపు రెండునెలల్లో ఈ పనులు పూర్తి కావాలన్నారు. చెరువుల కింద ఆయకట్టును స్థిరీకరించడంతో పాటు కట్టలు, కాల్వలకు సంబంధించి ఉన్న సమస్యల్ని గుర్తించాలని పేర్కొన్నారు. చెరువులకు నీటిని తరలించే కాల్వలకూ మరమ్మతు చేయాలని సూచించారు. పూడికతీతతో పాటు ఆయకట్టు రక్షణ, పూర్తిస్థాయి నీటి మట్టాన్ని (ఎఫ్‌టీఎల్) నిర్ధారించడం, అక్రమణలు ఉంటే తొలగించడం వంటి ప్రక్రియలు ఏకకాలంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖతో కలిసి చేపట్టాలని నిర్దేశించారు. చెరువులతో పాటు జూరాల, మూసీ ప్రాజెక్టులోనూ పూడికతీతను చేపట్టాలనిసూచించారు.